బుద్ధిమంతుడు

'మదన్'

"టులెట్" అన్న బోర్డు కనిపించగానే ప్రాణం లేచి వచ్చినట్లయింది ఉదయం నుంచి కాళ్ళు పడేలా తిరిగి తిరిగి ఉన్న శ్రీధర్‌కి

"ఏమండీ" అంటూ మెల్లిగా తలుపు కొట్టాడు

"ఆ వచ్చా! ఎవరూ?" అంటూ తలుపు తీసి, అక్కడ నిలబడివున్న యువకుని నఖశిఖ పర్యంతం ఒకసారి పరిశీలించింది అన్నపూర్ణమ్మగారు అంతలోనే ఆమె బుర్రలోకి మెరుపులాంటి ఆలోచనొకటి వచ్చి, "ఏం బాబూ, ఎవరు కావాలి?" అంది

"అక్కడున్న బోర్డును చూచి వచ్చేనండి అద్దెకు ఏమైనా ఇస్తారేమోనని" అంటూ నసిగేడు శ్రీధర్

ముందతని కులం, గోత్రం అడిగి చదువుకుంటున్నాడో, ఉద్యోగం చేస్తున్నాడో అడిగి చివరకి "వివాహం అయిందా?" అని అడిగింది అద్దెకిచ్చేందుకు ఇవన్నీకూడా కావాలి కాబోలు దేముడా! అనుకుంటూ కొంచెం సిగ్గుపడూ "లేదండి" అన్నాడు

అడగవలసినవన్నీ అయ్యాక, తనకు కావలిసిని సమాధానాలు రాబట్టుకున్నాక "ఆ ఎదురుగా కన్పించే ఔట్ హౌసే అద్దెకిచ్చేది రా నాయనా చూసుకుందువుగాని" అంది

ఆమె నోటివెంట ఏం వస్తుందో, మళ్లీ ఎక్కడ వేటకు బయలుదేరవలసి వస్తుందోనని భయపడుతున్న అతనికి ఆమె మాటలు శ్రవణానందకరంగా విన్పించాయి ఆమె ముందు నడుస్తూంటుంటే ఆమె ననుసరించేడు

ఇల్లు బాగానే ఉంది గాలి, వెలుతురు బాగా వస్తున్నాయి అద్దె ఎనభై రూపాయలు ఆ మాటకొస్తే అసలా ఇంటికి ఎనభై రూపాయలు తక్కువే మారు మాట్లాడకుండా పర్స్‌తీసి "ఇదిగోనండీ అడ్వాన్స్" అన్నాడు

"దానికేం తొందర" అంటూనే తీసికొని "సామాన్లు, అవీ ఎప్పుడు తెచ్చుకుంటావు? ఈ రోజు మంచిదే"

"సాయంత్రం తెచ్చుకుంటానండీ" అంటూ తాళంచెవి తీసికొని వెళ్లిపోయాడు

* * *

భర్త విశ్వనాధంగారు రాగానే "ఏమండీ! మన ఔట్ హౌస్ అద్దెకిచ్చేసానండీ" అంది

"ఎవరికేటిమి? ఎంతకిచ్చావ్?"

"ఎనభై రూపాయలకండీ" అని ఆవిడ అంటుండగానే "ఆ!" అన్నారాశ్చర్యపోతూ

"నేనేం వెర్రిదాన్ని కాదు కాలేజీలో లెక్చరర్ చాలా నెమ్మదస్తుడులా ఉన్నాడు" అంటూ ఆయన చెవిలో ఏదో గుసగుసలాడింది

"ఎలాగైనా నీది గట్టిబుర్ర" అనిమెల్లిగా నవ్వేరు

* * *

సాయంత్రం కాలేజీ నుండి వస్తున్న మంజులకి రిక్షాలోంచి పెట్టె, బెడ్డింగు, క్యారియర్ మొదలైన కొద్దిపాటి సామానుతో దిగుతున్న శ్రీధర్ కన్పించేసరికి చెప్పులు టకటకలాడించుకుంటూ కోపంగా తల్లిదగ్గర కెళ్లి "అమ్మా! సూడెంట్స్ కెవరికీ ఇవ్వద్దని చెప్పాను గదా!" అంది

"స్టూడెంట్ కాదే లెక్చరర్‌ట"

'ఎవరో ఒకడు ఒంటరి వాడికివ్వద్దన్నానుగా'

"ఆ, నీమాట నీదేగానీ పిల్లా జెల్లా ఉన్నవాళ్లకిస్తే ఇల్లు పాడవటమే కాక మొక్కా మోడు కూడా ఉంచరు ఏమైనా అంటే దెబ్బలాడ్తారు" దాంతో మంజుల లోపలికెళ్లిపోయింది

* * *

విశ్వనాధం, అన్నపూర్ణమ్మగార్ల ఏకైక సంతానం, మంజుల వారికి డబ్బుకు కొదవ లేదు దాంతో మంజుల ఐశ్వర్యవంతురాలే కాకుండా అందం, తెలివితేటలు కూడా ఉన్నాయి వాటికి సమపాళ్లల్లో అహంభావం కూడాఉంది ఆ ఇంట్లో ఆమె మాటకి తిరుగు లేదు ఇంటర్మీడియట్ పూర్తికాగానే ఆమెకు వివాహం చేసి కళ్లెదురుగా కూతురూ, అల్లుడూ చిలకా, గోరింకల్లా తిరుగుతూ ఉంటే చూడాలని కోరికగా ఉంది, అన్నపూర్ణమ్మగార్కి ఆమె ఉద్దేశ్యం చదువూ, సంధ్య ఉన్న బుద్ధిమంతుడైన కుర్రాణ్ణి చూసి, ఇల్లరికం ఉంచుకుంటే కూతురెప్పుడూ తన కళ్లెదురుగానేఉంటుందని, అటువంటిఅల్లుడి కోసం గాలించ సాగేరు, అన్నపూర్ణమ్మగారు అందుకు ససేమిరా ఒప్పుకోలేదు, మంజుల ఆత్మాభిమానాన్ని చంపుకొని ఇల్లరికం ఉండటానికంగీకరించే ఏ యువకుణ్ణీ చేసికోనని ఖచ్చితంగా చెప్పేసి బి ఎస్సి లో చేరిపోయింది అందుచేత ఆ ఉద్దేశ్యం మార్చుకోక తప్పలేదు పోనీ ఉన్న ఊళ్లోనే తమ అంతస్తుకు తగ్గ సంబంధం చేస్తే రోజూ కళ్లకు కన్పిస్తూ ఉంటుందని అనుకుంది

* * *

"ఓసేవ్ మంజూ! మన వీధి చివర మేడ లేదూ?"

"ఊఁ ఎందుకు లేదూ కళ్లకు కన్పిస్తూనే వుందిగా"

"నే చెప్పేది విను అడ్డురాకు ఆ రిటైర్డ్ జడ్జిగారు లేరూ, ఆయన కొడుకును చూసావా?"

"ఆ చూసాను నిక్షేపంగా విన్న కార్లో వెడుతున్నాడే ఏమైందిటా పాపం!"

"చాల్లే చిన్నపాపాయిననుకుంటున్నావు ఆ వెక్కిరింతలు మానేసి నేనడిగిందానికి సరిగ్గా సమాధానం చెప్పు ఆ అబ్బాయి నీకు నచ్చేడా?"

"అదా నువ్వడిగేది అతనికి తోకొక్కటే తక్కువ ఎర్రగా, అచ్చు పండుకోతిలాగే ఉంటాడు"

"పోని ఆ ప్లీడరుగారి తమ్ముడూ?"

"ఓ అతనా! అందరూ లక్ష్మణస్వామని చెప్పుకుంటారు అలాగైతే ఊర్మిళాదేవిలా నిద్ర పోవాల్సిందే నా కసలే నిద్ర తక్కువ" అంటూ నవ్వుతూ కళ్లు తిప్పింది

ఇలాగ ప్రతీ వాళ్లకూ ఏదో వంక పెట్టేసి ఒక్కటీ పడనిచ్చేదికాదు

"అన్నిటికీ అన్ని వంకలూ పెడ్తూకూర్చో నా కసలే గుండెనెప్పి ఎప్పుడో ఆ కాస్త ప్రాణం గుటుక్కుమంటుంది నీ నెత్తిన రెండు అక్షింతగింజలు వేసేయోగం నా ముఖాన్నరాసి ఉంటేగా'

"అమ్మా నీ కేమీ ఫరవాలేదు నే పుట్టినప్పటి నుంచ వస్తోంది నీకా నెప్పి" అంటూ ఎప్పటికప్పుడు కొట్టి పారేస్తూ వుండేది

ఏ పెళ్లి బాజాలు వినిపించినా తమ ఇంట్లో ఎప్పుడు మ్రోగుతాయోనని, ఎవరు మనవళ్ల నెత్తుకున్నా తనకాయోగం ఎప్పటికి పడుతుందా అని ఎదురు చూస్తూ ఉండేది, అన్నపూర్ణమ్మగారు

మంజుల మాత్రం ఏ సంబంధమూ ఒప్పుకొనేది కాదు పోనీ కాలేజీలో ఎవరినైనా

ప్రేమిస్తోందా అంటే అదీ వున్నట్లులేదు కాలేజీలో చేరిన కొత్తల్లో ఒకళ్లిద్దరు వెర్రి మొర్రి వేషాలు వేయబోతే చెప్పుతో గట్టిగానే బుద్ధి చెప్పిందట దాంతో మగపిల్లలెవ్వరూ కన్నెత్తి చూడలేదుట ఆమెకు భద్రకాళి అని పేరు కూడా పెట్టేరుట

అన్నపూర్ణమ్మగారు మధ్య మధ్య భర్త మీద విరుచుకుపడేది "మీ రింత అలుసు ఇవ్వబట్టే అదీ అట్లా కొరకరాని కొయ్యలా తయారైంది"

"పోనీలేవే దానికిష్టమైనప్పుడే, దానికి వచ్చిన వాడిని చేసుకుంటుందిలే" అనేవారు

"ఆ, దీని ఈడుదే వాళ్ల శశిరేఖ పనస పండు లాంటి బిడ్డను కంది ఎంత ముద్దుగా వున్నాడనీ, ఆ మనవణ్ణి చూసుకుని ఆవిడ వింత మురిసిపోతోందో ఇంతకీ నా ముఖానికి ఆ యోగం ఉండొద్దూ" అని బాధపడేది

"అమ్మా! ఎందుకంత బాధపడతావ్? మన లిల్లీకి ఆరు పిల్లలు పుట్టేయి అవి కూడా బొద్దుగా ముద్దొస్తున్నాయ్ వాటిని హాయిగా ఎత్తుకుని కూర్చో"

"ఎత్తుకుంటానమ్మా, ఎత్తుకుంటా దేవుడు నా ముఖాన్న పిల్లి పిల్లలను, కుక్క పిల్లను ఎత్తుకోమనే రాసేడేమో"

ఆవిడకు కూతురి పెళ్లి ఒక సమస్యలా తయారయింది అందుకనే అద్దెకోసం వచ్చిన ఆ కుర్రాణ్ణి చూడగానే అన్ని విధాల బాగా ఉన్నట్లు కన్పించి అద్దె ఎక్కువ చెపితే ఎక్కడ పోతాడోనని తక్కువ అద్దెకే ఇచ్చి తను వేసిన పాచిక పారటం కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు అన్నపూర్ణమ్మగారు

* * *

మంజుల వారం రోజుల వరకు అత[ని] ప్రవర్తనను వాచ్ చేస్తూనే ఉంది అతన స్నానానికి వెళ్లేడప్పుడు కానీ బయట నుం[డి] లోపలకు వచ్చేడప్పుడు కానీ తల ఎత్తి చూసేవాడే కాదు ఒకటి రెండుసార్లు ఆమె చూడకుండా మేడ దిగుతున్నప్పుడు ఆమెకే[సి] ఒకసారి చూసి బాధగా తల వంచుకునేవాడు అతను మంచి వాడేనన్న నిర్ధారణకు వచ్చే[సి] అతని విషయం పట్టించుకోవడం మానేసిం[ది] మంజుల

ఒకరోజు వాన పడుతోంది ఆమె క్లాసే[స్]కార్లో వెళ్లబోతుంటే, అతను సైకిల్ పుచ్చుకుని కాలేజీకి వెళ్లటం కోసం వానతే[రిపి] చూస్తూ నించున్నాడు ఆమెకు జాలివే[సి]

బుద్ధిమంతుడు

తన కారులో ఎక్కమంది. అతను మొహమాట పడ్తూనే ఎక్కాడు ఆ రోజు నుండి ఆమె తరుచు అతన్ని తన కార్లోనే దింపుతోంది తల్లికీ విషయం తెలిసి చాలా సంతోషపడింది

కొన్నిరోజులకు తరుచూ అతని గదిలో అతనిచేత పాఠాలు చెప్పించుకొనేది. అమ్మా అతనికి అవిష్టం, ఇవిష్టం అంటూ అన్నీ పట్టుకువెళ్లి, పెట్టి వచ్చేది. గంటల కొద్దీ అతనితో నవ్వుతూ కబుర్లు చెప్తూవుంటే ఏనుగెక్కినంత సంబరంగా ఉండేది అన్నపూర్ణమ్మగారికి ఇద్దరూ కలిసి సినిమాకు వెడ్తూ ఉంటే చిలకా గోరింకల్లా వున్నారని మురిసిపోయేది.

తన కోరిక తీరే తరుణం ఆట్టే దూరం లేదనుకొని జరగబోయే పెళ్ళిని గురించి కలలు కంటూ ఉండేది పెళ్లి ఎంత ఘనంగా చెయ్యాలో, కూతురుకు ఏమేమి నగలు చేయించాలో, అల్లుడికి ఏమేమి పెట్టాలో, ఏం ఫర్నిచర్ ఇవ్వాలో ఆలోచించు కుంటూ ఉండేది

మధ్య మధ్య భర్త కూడా "పూర్ణా! నీ పాచికెంత వరకొచ్చింది ?" అంటూ నవ్వేవారు ఏ రోజు జరిగిన విశేషాలు ఆ రోజు చెప్తూ ఆనందపడి పోయేది.

మంజుల బర్త్‌డేకి ఒక చీర కూడా ప్రెజెంట్ చేసేడు, శ్రీధర్ నిజానికి అది తమ అంతస్తుకు తగింది కాకపోయినా చాలా బావుంది అంటూ, తరచు అదే కట్టుకోమనేది. కూతురికి బాగా నచ్చాడనే నిశ్చయానికొచ్చి ఈ శూన్యమాసం పోయేక వాళ్ల వాళ్ల అడ్రస్ కనుక్కొని ముహూర్తం పెట్టించాలని చూస్తోంది, అన్నపూర్ణమ్మ

పరీక్షలై పోయాయి శలవలిచ్చారు అతను మెల్లిగా వచ్చి "మంజుల ఇంకా రాలేదా అండీ ?" అన్నాడు

"కూర్చో నాయనా ఇంకారాలేదు ఏం?"

"నేను మా ఊరు వెడుతున్నాను చెప్పి వెడదామని వచ్చానండీ "

"చూడు బాబూ! మీ అడ్రస్సూ అదీ చెప్తితే మీ వాళ్లతో మాట్లాడి ముహూర్తం పెట్టిస్తాను "

అతను తెల్లబోతూ ఉంటే "అదేనాయనా! అమ్మాయి నీకు నచ్చింది కదా మీ వాళ్లతో చెప్పి ముహూర్తం పెట్టిద్దామనీ, '

"మీరు మాట్లాడేదేమిటో నా కర్థం కావడం లేదండీ" అన్నాడు అమాయకంగా.

ఈ సారి ఆవిడకు కొంచెం కోపం వచ్చి "అమ్మాయితో సినిమాల కెళ్లటం, షికార్లు కొట్టటం తెలుసును కాని నా మాటలే అర్థం కావటం లేదా?"

అతనికి నోటమాట రాలేదు తెల్లబోతూ "నాచనువు మీకు అటువంటి అపోహను కలిగిస్తే నన్ను క్షమించండి నాకు ఇదివరకే మా మేనమామ కూతురితో నిశ్చయమైందండీ" అని సిగ్గుపడుతూ చెప్పాడు

వీడి సిగ్గు చిమడా అని మనసులోనే అనుకొని "ఆసంగతి ముందే ఎందుకుచెప్పలేదూ ?" అంది

"ఏ సంగతండీ ?"

"అదేనయ్యా నీ కిదివరకే పెళ్లి నిశ్చయమైందనీ"

"మీరు అడగలేదు కదండీ "

ఇంతలో మంజుల గబగబా లోపలికి వచ్చి, అతన్ని చూసి "నువ్వింకా ఊరికి వెళ్లిపోయావేమో ననుకుంటున్నాను ఈ సారి ఒక్కడివీ కాదు వదినను కూడ తీసుకురావాలి తెలిసిందా?" అంది

అన్నపూర్ణమ్మ "ఆ!" అంటూ తెరచిన నోరు తెరచినట్లే వుంచేసి, అక్కడే ఉన్న సోఫాలో కూలబడింది

అతను వెళ్లిపోయాడు

మంజుల తల్లి వెనుక నిలబడి ఆమె మెడ చుట్టూ చేతులు వేసి "అమ్మా! భగవంతుడు నాకు అన్నయ్యలేని లోటు తీర్చాడమ్మా శ్రీధర్ చెల్లెలు అచ్చు నాలానే వుండేదట ఆమె ఏక్సిడెంట్‌లో చచ్చిపోయిందట ఆమె ఫోటో చూపించి కళ్లనీళ్లు పెట్టుకున్నాడు" అని చెప్పింది

ఇంతలో విశ్వనాథంగారు వచ్చి భార్య దిగులుగా కూర్చోవడం చూచి "ఏం పూర్ణా! అలా వున్నావు? నీ పాచిక పారలేదా ?" అన్నారు కూతురుకేసి చూసి నవ్వుతూ ఆవిడ కోపంగా "మీ రిద్దరూ కలిసి నన్ను గాడిదను చేసారన్నమాట" అంటూ లేచి, తనగదిలోకి పోయి పడుకుంది

తెల్లారింది!

— వారణాసి రామమూర్తి

తెల్లవారగలేచి
పిల్లజెల్లల లేపి,
ఇల్లు వాకిలి వూడ్చి
అంట్లు చెంబులు తోమి,
కుంపటంటించి
కాఫీకి నీళ్లెట్టి,
పాలవాడెప్పుడొచ్చు
పనెప్పుడవునంచు,
పుల్లలేరుకువచ్చి
పొయ్యి రాజేసి
పొగలు చిమ్మేదాని
వూదుచు కూర్చుంటి!

పాలవాడొచ్చె
పోసిపోయె నొకగిద్ద !
'కూర'లమ్మివచ్చె,
'కొట్టు' శెట్టివచ్చె
డబ్బు, డబ్బంచును! వారి
సర్దిపంపుటకు

పట్టె చాలక్మైము!

పిలుకు పలుకూలేక
ంటింట్లో నాసామి
పనిగట్టుకు కూర్చుండి
పొయ్యి వూదుచునుండె,
పొయ్యి రాజకుండె!

పాలుపాలనే పిల్లల
కసిరికొట్టేసి,
ఆకలినిచంపేటి
'వోషధి' కాఫీయంచు
గిద్దెడు పాలలో
చెంబెడు నీళ్లోసి,
కాఫీని కలిపేసి

గ్లాసుల్లో పోసిస్తి !

పల్చబడిన మొహాలు
ఎండిపోయిన జుట్లు,
చినిగిపోయిన ముక్కలు
చివికిపోయిన బట్టలు,
సరిచేసుకొని
సర్ది చూచుకొని
బడికిపోయిరి పిల్లలు !
పనికై పోయెను సామి !

పొగలు చిమ్ముచుండెగాని
పొయ్యి రాజదాయె
పొగలు సెగలేగాని
జీవనాన సొంపులేదు !
పొగచూరి పోవుచుండె
ఇల్లు ! వళ్లు !

బడికి పోయెడి నా పాపలు
పెద్దలైయ్యేదు నెప్పు ?
బక్కచిక్కిన నాసామికి
పనిదొరుకు నెపుడు ?
పొయ్యి రాజునెపుడు ?
నూక సంకటపు టెప్పుడు ?

పొయ్యిలోని పొగలు సెగలువారె
కళ్ల నీళ్లుగమ్మి సుళ్లువారె !
లోకి సూర్యుడ చ్చి పడియె
చూరుదాటి !
ఏమిజేతును పని
ఇంకేమి గలదు ?
ఈ రోజుకీ బ్రతుకు
తెల్లగా తెల్లారి పోయె !